

# నలిగిన గులాబి

కృష్ణప్రియ

'కాలం కలవరిస్తోంది' నిద్రపోతున్న అరుంధతిని...నిద్రలోను మెలుకువలోను కూడ నిర్భయంగా జీవించలేని అరుంధతి కలవరపడుతూ లేచి నిలబడింది.

'ఎదురుగా చలపతి... ఒక్క చూపులోనే కామం కవ్వించగా చెలరేగిన విషపు నవ్వుని రువ్వి అలాగే రాతి బొమ్మలా నిలబడ్డ అరుంధతివయిపు రెండడుగులు వేశాడు.

వివేకం మేల్కొన్న అరుంధతి అదురుతున్న గుండెల్ని అదిమిపెట్టి వణుకుతున్న పెదవుల్ని మునిపంటిక్రింద నొక్కి సాగినంతవరకూ పెదవుల్ని విప్పార్చి నవ్వు నభినయించింది.

'నిన్న వస్తానని రాలేదేం?'

అధికారము—అహంకారము చిందిపడేలా ప్రశ్నించాడు చలపతి. అరుంధతి మెదడు బహు పదును కలది. ఫక్కున నవ్వేసింది. చటుక్కున అక్కడినుండి ప్రక్కగదిలోకి వెళ్ళి అద్దమున్న అలిమారు తలుపు తెరచి వెళ్ళి తెరిచి తిరిగి మూసింది....తిరిగి అతను నిలబడ్డ హాల్లోకి తిరిగివచ్చి వంటగదివయిపు పోరజూస్తూ అతనివయిపొకసారి ఓరగా చూసింది.

చలపతికి వంటగది దరిమిలాకి అడుగులువేసే దమ్ములేవు. అటు ప్రక్క మూడు భాగాల వాళ్ళకి ఉమ్మడిగా ఒకటేవరండా, వరసగా వంటగదులూను. అతనిలోని కాముడు జారుకున్నాడు. అదును కనిపెట్టిన అరుంధతి ఒక్కంగలో గడపదాటి వంటగది తలుపు తెరిచి లోపలికివెళ్ళి అలమారులో గిన్నెలను సర్దటం ప్రారంభించింది.

ఐదునిముషాలకి తిరిగివచ్చిన వెనుక తీరుబాటు చిక్కినదానిలా చలపతి ముందుగా ఒక కుర్చీలొక్కుని కూర్చుని పమిటకొంగుకి చేతులు తుడుచుకుంటూ.

'ఊః ఇక చెప్పండి?'అంటూ నవ్వింది అరుంధతి.

తన భావాలను చేతల్లో తప్ప చూపలేని అర్భకుడు చలపతి చేతిగడియారంలోకి చూసుకుని నిరాశగా నిట్టూర్పుతూ నీరసంగా పైకి లేచాడు వెళ్ళటానికి.

ప్రాధేయతో మరేదో తెలియని విధంగా మొహంపెట్టి అతని వయిపు చూస్తూ అతనికన్నా ముందుగానే వీధి గడపదాటి పై మెట్టుమీదికొచ్చి నిలబడిందామె, అతనొచ్చినప్పుడల్లా సాగనంపటానికామె నిలిచే చోటది.

బుద్ధిమంతుడిలా మెట్టుదిగి వెళ్ళాడతను.

చూరు క్రీనీడలో ఒంటరిగా మిగిలిపోయిన అరుంధతి మొహానికి ఈదరగాలి రివ్వున కొట్టుకొంది. ఆమె పెదవులు పంటిక్రింద బిగువుగా బిగిసినవి. 'చలివలన కాదు' తన దుర్గతికి చేసేదిలేక.

గదిలోకొచ్చి దిండుకి తల ఆన్చుకుని బావురుమని యేడ్వాలనుకున్నది కాని వీలుకాదు 'తను ఏడ్వలేదు. ఏడ్వడాని కసలు అర్హతే లేదు.'

ఏడ్పురానిగుండెలు శృతిమించి శబ్దం చెయ్యటం స్పష్టంగా వినిపిస్తున్నది. కన్నీరు చిందని కనులు మంటల్లాగా ఆవిర్లు క్రక్కుతున్నవి. అందమైన అరుంధతి తన అద్భుతమైన నటనని—తన జీవితగమనాన్ని మరొక పునశ్చరణచేసుకుని చూడటానికి ప్రయత్నించింది. ఆమెలో మిగిలింది తృప్తి గుర్తయినా బాధకథైనా అదే

మెం అందుక అంగ చూసుకున్నది.

*　　*　　*

కాలానికి కళ్ళేలు బిగించటంచేత కావి తనంతో కాలుజారింది అరుంధతి. కామంతో మూసుకుపోయిన కనులు తెరుచుకోవటాని కొట్టేకాలం పట్టలేదు పాపం. లోకం కోడిలాకూసినా, సాటివాళ్లు కాకుల్లా పొడిచినా సహించి తలవంచిన ఆమెను దయ తలిచిన దయానిధిని సంఘం కవ్వించింది ముందు. తరువాత హెచ్చరించింది. దయానిధి మాత్రం తరగని అభిమానంతో అరుంధతి మునిగివున్న బురదగుంటనుండి బయటికి రావటానికి సహాయపడ్డాడు.

'పాపం. పతనమయాడు' అనుకుని వృథాగా సానుభూతి చూపించింది సాటి సమాజం అతనిమీద.

వేటినీ లక్ష్యపెట్టని అలక్ష్యం కల దయానిధి అరుంధతికి తానెంతవరకు సహాయపడగలడో అంతగానూచేసి ఆ తరువాత తన దారిన పోయాడు.

దయానిధి పేరు తలచనిదే దీప మెలిగించుకోలేని దుర్బల హృదయిని అరుంధతి. ముళ్ళ కంచెను మించిన కుళ్ళు సమాజాన్ని ధిక్కరించి నిర్భీతిగా జీవించటం ఏమంత సబబుగా తోచని పెత్తందారు పెరుమాళ్లయ్య పెద్ద కుమారుడు వెంకటేశం ఎందుకైనా మంచిదని ఓ చూపా వైపు వేసి కాపు సాగించాడు.

తనకొస్తున్న రోజువారి నాల్గు రూపాయలలోనూ అద్భుతంగా జీవించ నేర్చిన అరుంధతి, మంచితనం కొంతవరకూ చావని కొందరిలో బ్రతకటాని కాళ్ళే ప్రయాసపడలేదు అందరూ ఆమె గత చరిత్రని మరచి ప్రస్తుతాన్ని మెచ్చుకోవటం వరకూ వచ్చారు.

తన ప్రథమ ప్రయత్నానికి కలిగిన విజయానికి దయానిధి హృదయం తృప్తి పడింది. రెండవ ప్రయత్నంగా అరుంధతిని జీవిత పర్యంతం కాపాడాలని నిర్ణయించుకున్నాడు. అతని నిర్ణయాన్ని చాలామంది హర్షించినట్లు నటించినా, భగ్నం చెయ్యటానికి కూడా గట్టి ప్రయత్నాలు సాగుతున్నాయి.

అరుంధతి కిప్పుడు గతం గుర్తేలేదు. అదంతా ఒక పీడకలగా తలపోసి తన భావి జీవితం కోసం కలలు కనటం ప్రారంభించింది. పెరుమాళ్లయ్యగారింట ఆడపిల్లలిద్దరు హిందీపాఠాలు చెప్పించుకోవటానికి వస్తుంటారు కనుకను, ఆ కుటుంబంతో కొద్దిపాటి చనువున్నది. పెరుమాళ్లుగారు యాభయ్యవపడిలో వున్న పెద్దమనిషి గనుక అతను ప్రదర్శించే చనువుని అంతగా అపార్థం చేసుకొనేదికాదు అరుంధతి.

కూతుళ్లిద్దరూ హిందీ మూడవ పరీక్ష పాసయ్యారని అరుంధతి వాళ్లకు గురువుగారు గనుక సాయంకాలం అటు షికారు నుండి తిరిగివస్తూ బజారులో ప్రవేసించి గురుదక్షిణగా కొన్ని విలువైన అలంకరణ సరంజామాలతో అరుంధతి ఇల్లు చేరుకున్నారు.

ఆ దినం అరుంధతి చాల సంతోషంగా వుంది. ఎన్నడూ లేనంత బాగావుంది. దయానిధి ప్రయత్నం ఫలించింది. తనకు చెప్ప నలవికాని మానసికోల్లాసంగా వుంది. తన దగ్గర ప్రయివేట్లు చెప్పించుకున్న ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండ పాసయ్యారు.

జడ చివరిపాయ అల్లుకొని వెనక్కివేసుకుంటూ ఉలిక్కిపడి వెనక్కితిరిగిచూసింది. పెరుమాళ్లయ్యగారు నవ్వుతూ నిలబడి వున్నారక్కడ. చాలా సంతోషించింది అరుంధతి. తన యింట్లో వున్న ఒకే కుర్చీని తెచ్చి అతనికి వేసి గౌరవంగా కూర్చోమని కోరింది.

ఏం మాట్లాడాలో తోచని అతనికి గ్లాసెడు నిమ్మకాయ నీళ్లు తెచ్చేందుకని లోపలికి వెళ్లింది. ఆమె తిరిగి వచ్చేటప్పటికి చిన్న బల్లమీద చీర, పూలు, పౌడర్లు పేర్చివుంచాడాయన. వాటిని చూడగానే గతుక్కుమన్న దామె హృదయం.

'అమ్మాయ్! ఇవి నీ కోసమే–తీసుకో. అమ్మాయి లిద్దరూ సినిమాకి వెళ్లారు. ఇవ్వాళటి పనిని రేపటికి వాయిదా వెయ్యటం నాకు అంతగా చేతకాదు. అందుకని నేనే తీసుకొచ్చాను.'

అయిష్టంగా వాటివైపు చూసినా తీసుకోవటం మాత్రం తప్పలేదు అరుంధతికి. అప్పటికి కదలక అలాగే కూర్చుండి పోయిన పెరుమాళ్లయ్యగార్ని సంశయించిందామె మనసు. చేతిలో నున్న వాటిని అలమరులోకి నెట్టి తలుపు నానుకుని, నేలలోకి చూస్తూ వుండిపోయింది చాలాసేపు.

'అదేమిటమ్మాయ్! ఆ చీర కట్టుకొని పూలు జడలో పెట్టుకొని వస్తే కళ్లతో చూసి సంతోషించాలని కూర్చున్నాను.'

పెరుమాళ్లయ్యగారి అభిలాష అరుంధతికి కంపరం పుట్టించింది. కాని అంతరాత్మ ఒక ప్రక్కన నిర్భీతిగానే వున్నది. 'తండ్రి అంతటివారాయన. తన బిడ్డల కింత శ్రద్ధగా ప్రయివేటు చెప్పినందుకు సంతృప్తిగా తన పిల్లగా భావించి తననావిధంగా చూడగోరి వుండవచ్చుని' సరిపెట్టుకోక తప్పలేదు చివరికి.

తప్పదు మరి. నెలకి యాభై రూపాయల ఆదాయం వారిది.

పంచపాళీలోని తలుపులు ఓరగా వేసి వచ్చి గది తలుపులుమూసి క్రొత్త చీర మడతలువిప్పి పాతచీరని మేకుకు భద్రంగా వేసి లోపల లంగాని సరిచూసుకుని కొత్త చీర కట్టుచెంగు దోపుకుంటూ చటుక్కున గదిలోకి పంచలోకివున్న సగం మూసిన కిటికీవయిపు తలెత్తి చూసింది.

కాలం నేర్పిన పాఠాల్లో మొదటిది పురుష సమక్షాన్ని తనను తను మరువక పోవటం...చప్పున, స్విచ్ బోర్డుపైకి చేయిచాపి ఆర్పివేసింది లైటుని. కిటికీ లోంచి కాంక్షతో మెరిసే యాభైయేళ్ల కామపిశాచి కళ్లు ఆమెను సిగ్గుపడేలా చెయ్యలేదు — కాని — భయాన్ని రగిల్చి వదిలాయి...పెరుమాళ్లయ్య మోతుబరేగాక పలుకుబడిగల పరమ దుర్మార్గుడని వినికిడి...

'నిజానికి వాళ్లమ్మాయిలలో వున్న మొద్దుతనాన్ని పోగొట్టి ఏచదువులూ అబ్బని వాళ్లకి హిందీలో ప్రవేశం కలిగించగలిగింది అరుంధతి... అందుచేతనే పెరుమాళ్లయ్యగారు అరుంధతికి సమాజంలో కొద్దిచోటు చూసిపెట్టారు...సంఘంలోని బడాపెద్దలు అరుంధతి సౌకమూపు చూడాలనుకున్నా వీలుకాక తోకముడిచిన తోడేళ్లలా వెనక్కి తగ్గారు...

కట్టుకున్న చీరని పాముని విదిలించినట్లు విదిలించి పారేసి పాతచీరని తడిమి లాగి ఎలాగో చుట్టబెట్టుకుని లైటువేసి. అదురుతున్న గుండెలతో గదిలోంచి బయటపడింది అరుంధతి...

పెరుమాళ్లయ్య కళ్లు నిరాశగా

చూశాయి అరుంధతిని. 'అతడ్నెలాగైనా మంచి మాటలతో సాగనంపాలని ఆలోచనలో పడింది అరుంధతి...

'అదేమిటమ్మాయ్! కట్టుకోకుండానే తిరిగొచ్చావ్?...అంటున్న పెరుమాళ్లయ్య గార్ని 'నేనాకేళ పొరబడినానేమో'అన్నట్లు చూసింది...

'అది కాదండీ! నాల్గు రోజుల్లో నా పుట్టినరోజు వస్తుంది. అప్పుడింత మంచిచీర ఎలాగా కొనలేనుకదాని...'అనుకోకుండా దొరికిన అబద్ధాన్ని వుపయోగించుకుందామె.

'ఓహో! అయినా అప్పుడు మరొకటి కొనుక్కుందువుగా! 'సరే... నీ పుట్టిన రోజునవీకంగా మాఇంటికి వచ్చేయమ్మాయ్!'

పెరుమాళ్లయ్యగారు ఏదో చెప్పుకు పోతున్నారేకాని తను వినలేదు అరుంధతి... ఆమె కళ్లు కిటికీలో గిర్రుగిరా తిరుగుతున్న గడియారం పెద్దముల్లు మీదుంది—

'దయానిధి... నా హృదయంలో పూజలందే దయానిధి... దయానిధి...'

అరుంధతి మనసు మూగగా గొణిగింది..

ఠంగున ఏడు గంటలు కొడుతూంది ప్రక్కభాగంలోని గోడగడియారం. అరుంధతి గుండెలు లయకలుపుతున్నవి...అప్రసన్నంగా వున్న ఆమె చర్యలను చూసి పైకి లేచారు పెరుమాళ్లయ్యగారు.

'అమ్మాయ్! తప్పకుండా వస్తావుగా?

# నలిగిన గులాబి

అంటూ బయటికడుగువేసిన పెరుమాళ్లయ్య వయిపు గౌరవంగా కృతజ్ఞత మెరిసే కళ్లతో చూసింది. ఆయన కారు కదిలే వరకు గుమ్మంలో మొహమంతా చిరునవ్వు పులుముకుని నిలబడిపోయిన అరుంధతిని— సూదుల్లాంటి ఓరచూపులతో గమనిస్తున్నాడు ఎదిరింటి కుర్రాడు గుర్నాథం... గమనించిన అరుధంతి ఒకసారటు అసహ్యంగా చూసి లోపలికి రాబోతూ తననే సూటిగా చూస్తున్న ప్రక్కింటి పిన్నిగార్ని చూసి గతుక్కుమన్నది "ఎవరొచ్చి వెళ్లినా 'మొగాళ్లయితే యిక చెప్పనే అక్కర్లేదు' తప్పనిసరిగా సంజాయిషీ యిచ్చుకోవాలి అరుంధతి" అది ఆమె ప్రారబ్ధం. ఆమెపై వున్న ముద్రని కప్పుకోవటానికామె పడే పాట్లలో అదొక అవస్త. పెరుమాళ్లయ్య కదా ఇంటికొచ్చింది...

'ఉహూ! పిన్నీ! వాళ్లమ్మాయిలిద్దరూ పాసయ్యారని—పాపం ఆయనకి చాలా సంతోషమేసి.........'

చెప్పటానికక్కడ వ్యవధిలేదు అరుంధతికి నోటిలోనిమాట నోట్లో వుండగానే వీధి లైటుక్రింద ఒక మొగ ఆకారం కనిపించిందామెకు.

'వస్తాను పిన్నీ! దయానిధిగారు వస్తున్నట్లున్నారు' అంటూ లోపలికి పరుగెత్తి గోడకి కొట్టివున్న అద్దం ముందు నిలబడి జుట్టు సరిదిద్దుకుంటూ వుండిపోయింది.

అతను లోపలికి రావటము వీధి తలుపులు దగ్గరగా చేరవెయ్యటమూ అరుంధతిని అద్దం ఎదుటినుండి ప్రక్కకి తిరిగేలా చేశాయి. దయానిధి ఏవేళలో వచ్చినా అలా చెయ్యడు. వస్తూనే గాలికోసం తలుపులు విశాలంగా తెరిచి వుంచటం అతని అలవాటు.

అరుంధతి గుండె ఆగిపోతుందేమో అనే సంశయంతో అరచేయి అదుముకుంటూ గోడకి చేరబడింది. ఆమె నిస్సహాయపు చూపులను గమనించిన అతను అదే అదునని చొరవగా ముందుకొచ్చి — గోడనానుకున్న ఆమెను బిగువుగా. 'గాలి పీల్చేందుకు కూడ అవస్థపడే విధంగా' గుండెల కదుముకున్నాడు.

హఠాత్పరిణామానికి అరుంధతిలో సర్వశక్తులు నసించిపోయాయి. తనను అసహ్యకరంగా అతుక్కుపోతున్న శరీరాన్ని ప్రతిఘటించే శక్తిలేదు సరికదా, ఆమె కావాలనే అతనికి అనువుగా వొదిగిపోయిందనే భ్రాంతి పుట్టించింది.

ఐదునిమిషాల తరువాత కోలుకున్న అరుంధతి వివేకం. 'తనను అసభ్యంగా ఆక్రమించుకున్న వ్యక్తిని బలంగా గోడ వయిపు నెట్టింది.'


'పకపకా నవ్వాడతను.'

'మొత్తంమీద ఆడదాన్ననిపించుకున్నావే పిల్లా! ఏమిటో అనుకున్నాను, ఆ...... భలే!...'

దోసెడు గులకరాళ్లు ఖాళీ డబ్బాలో పోసి గులకరించినంత భీకరంగా నవ్వాడు అరుంధతిచే నెట్టబడ్డ అధమాధముడు.

'భయాన్ని పూర్తిగా మరచిపోయిన అరుంధతికి. భీకరమైన కామం రూపు దాల్చిన పెరుమాళ్లయ్య పెద్దకొడుకు వెంకటేశం నవ్వు నిలువునా వణికేలా చేసింది. కనిపించని అన్నిదేవుళ్లకి మొక్కుబళ్లు చెల్లించుకుంటూ ఆపాటికి రావలసిన దయానిధి ఇకనైనావచ్చి నాకీ బాధాకర వ్యవస్తనుంచి విముక్తి కలిగించడా?' అనుకుంటూండిపోయింది.

బలమైన వెంకటేశం చేతులొకసారి విదిలించుకుని అరుంధతికి దగ్గరగా



వచ్చాడు. అవసరమైతే నలుగుర్ని బిగ్గరగా అరిచి పిలవటానిక్కూడా తాహతులేని స్థితిమంతురాలామె ఒకవేళ అలా పిలిచినా వెంకటేశాన్ని చూసి సాహసించి లోపలి కొచ్చి 'అదేమని' ప్రశ్నించే ధీరుడాపేట మొత్తంలో లేడు. పైగా ఈమె పాత జీవితాన్నెత్తి చూపటానికి ఇన్నాళ్లకు వాళ్ల కవకాశం చిక్కినందుకు సంబర పడతారు.

అరుంధతి మనసు పరిపరివిధాల పోతూంది. ఏం చెయ్యాలో తోచని స్థితిలో కళ్లనిండా నీళ్లతో రెండుచేతులూ జోడించి అతనివయిపు దీనంగా చూస్తూ మూగగా వుండిపోయింది.

'ఎందుకన్నీళ్లు పెడతావ్? ఏం నేను మా నాన్నకన్నా తీసిపోయినవాడినా?...ఆ...'

'బలే జాణవనే పిల్లా! నీ సంగతి తెలిసినా చూసీచూడనట్లూరుకున్నాను కాని ఇక వూరుకోలేనమ్మాయ్! ఈ ఊళ్లో నాకు నచ్చినదెవతైనా వుందంటే డబ్బుకి వచ్చిందా సరేసరి, లేపోతే, మన బలం వుండనే వుంది.'

'ఊ చెప్పు' నీకేం కావాలి? డబ్బా!...'

......................

'ఇదిగో చూడు అరుధంతీ! అనవసరంగా ఆలస్యం చెయ్యకు. నా కదే కిట్టదు... నీకేం కావాలో చెప్పు?'

'వెంకటేశంగారూ! మీ చెల్లితో సమమైనదాన్ని నన్ను క్షమించి వదిలి వెళ్లిపొండి.'

ప్రాధేయపడింది అరుంధతి.

'మరోకసారి అతి నిర్లక్ష్యంగా నవ్వాడు వెంకటేశం.'

'ఈ ధర్మపన్నాలు నా ఒక్కడిదగ్గరేనా పిల్లా! మానాన్న నేనెరిగుండగా పట్టుమని పదిరూపాయ లెవరికి బహుమానంగా ఇవ్వగా చూళ్లేదు. నీ కోసం ఏం కొని తెచ్చాడో మా డ్రైవరుగాడు చెప్పాడులే ... నాదగ్గ రెందుకుగాని దాపరికం...బేరముంటే తరువాత చూద్దాం. ముందురా! ... ఊ... పెంకితనం నాదగ్గర ప్రమాదం రా!'

'నన్ను విడిచిపెట్టు, మీ నాన్నకిచెప్తాను ఊ' ఏడుస్తూనే బెదిరించి చూసింది అరుంధతి. కాని అతని బలమైన చేతుల్లో అబల నిస్సహాయంగా నలగటంకంటె గత్యంతరం లేదు ఆమెను. ఎవరూ ఆదుకునే


## వాసూస్ వక్కపొడి ప్రత్యేకత ఏమిటి?

ఎంతసేపు నమిలినా చివరివరకు ఘాటు, సువాసన, రుచి కలిగివుంటుంది. పిప్పి రాదు. వగరు వుండదు. గొంతుక పట్టదు. నాలుక మొద్దెక్కదు. నమిలిన చాలా సేపటి వరకు నోరు రుచిగా, సువాసనగా వుంటుంది. నోరు బాగుండకపోవడం, కంపుకొట్టడం మొదలైన దోషాలను తొలగిస్తుంది. నీలంరంగు పేకెట్లలో తీపి వక్కపొడి, ఎరుపురంగు పేకెట్లలో తీపిలేని ఘాటు వక్కపొడి వుంటుంది. ప్రస్తుతం వాసూస్ వక్కపొడి 5పైసలు 50 గ్రాముల పేకెట్లలో ఆంధ్రదేశమంతటా లభిస్తుంది. వాసూస్ వక్కపొడి మీకు సంపూర్ణమైన తృప్తినిస్తుంది.

**డాక్టర్ వాసూ ప్రోడక్ట్సు, వివేక నగర్, హైదరాబాద్-20.**



కంటి రక్షణకు, అందమున
తప్పకుండా **దర్బార్ కాజల్**
(రిజిస్టర్డ్)
వాడండి




దర్బార్ చాంద (కుంకుం) & కాజల్ తయారు చేయువారు
**రాంబీర్ కంపెనీ, బొంబాయి-4 (ఇండియా)**



## సుఖం కావాలంటే?

మీ తీరిక కాలంలో సుఖ సంతోషాలకు **"తెలుసుకోదగ్గవి"** అనే పుస్తకం చదవండి. అందులో మిమ్మల్ని మైమరపించే ప్రేమగాథలు, నవ్వించే వింతలు, హాస్యాలు, మహాత్ముల జీవిత చరిత్రలు, పెద్దల జీవిత అనుభవాలు, ఆశ్చర్యాన్ని కాలక్షేపాన్ని యిచ్చే అద్భుతాలు, నవీన ఆరోగ్య సాధనలు, విచిత్ర ప్రేమగాథలు, జీవిత విజయమార్గాలు, వివాహ సమస్యలు, తెలివి సమాధానాలు, అద్భుత మానసిక శక్తులు, దివ్య సందేశాలు, ప్రపంచ ఘోరాలు, విషాదాలు, నవీన ఆత్మ పరిశోధనలు, మిత్రులను నవ్వించటానికి పనికొచ్చేవి, మానసిక బాధలు పోగొట్టుకొనే మార్గాలు, ఇంకా మీకెన్నో విధాల ఆనందానిచ్చే అనేక వందల విషయాలందున్నాయి. వెల రూ. 5/- పోస్టు ఖర్చు లుచితం. మీ సుఖానికి తప్పక చదవండి. **దేశసేవ ప్రచురణలు**, ఏలూరు, ఆంధ్రకు వ్రాస్తే మీకొక పుస్తకం వి. పి. పోస్టుద్వారా పంపబడును. SWASTIK

తాళికట్టినా లేకపోయినా; ఆమె ప్రవర్తనను సంస్కరించిన దయానిధిని హృదయ విదారకంగా పిలిచింది రమ్మని. అతడా పరిసరాలలో లేడని తెలుసు. అయినా అతని పేరుతో బిగ్గరగా రెండుసార్లు పిలిచి ఇక శక్తి లేక నిస్సహాయంగా అతని పశుబలానికి లొంగిపోయింది.

పైశాచికానందంతో ఆమెను పువ్వును నలిపినట్లు నలపటానికి ఆయత్తమవౌతున్న వెంకటేశానికి తల దిమ్మెక్కిపోయే దెబ్బ తగిలింది తలమీద. అతడు తల విదిలించుకుని వెనక్కి తిరగబోతుంటే మరొక దెబ్బ నుదుటికి తగిలింది. కంటిచూపు నోటిమాట లేకుండా నేల కరుచుకున్న వెంకటేశాన్ని దాటుకుంటూ నేలమీద చిందర వందరగా పడివున్న అరుంధతిని ఆప్యాయంగా లేవనెత్తాడు దయానిధి.

రక్తం స్రవిస్తున్న వెంకటేశాన్ని ఆ పరిస్థితిలోవున్న తనను తల్చుకున్న అరుంధతి దయానిధి కాళ్లదగ్గర స్పృహతప్పి కుప్పకూలిపోయింది.

అప్పటికి కిటికీలదగ్గర, గుమ్మాల దగ్గరా చేరి తమాషా చూస్తున్న ఇరుగు పొరుగువారిలో ఒకరు వెళ్లి పోలీసులకు 'ఖూనీ' జరిగిందంటూ ఖబురందించారు. అరుంధతికి ఉపచారాలు చూస్తున్న దయానిధిని పోలీసులు పలకరించారు.

అరుంధతి తేరుకునేసరికి, వెంకటే

# నలిగిన గులాబి

శాన్ని అంబులెన్సులోనూ దయానిధిని పోలీసువేన్‌లోనూ పట్టుకు వెళ్తున్నారు. ఒక్కవుదుటున దయానిధి దగ్గరకు వెళ్లి కన్నీళ్ల మధ్య అతన్ని చూసిందామె.

ఆప్యాయంగా ఆమె కన్నీళ్లు తుడిచి కదలబోతున్న పోలీసువేన్‌లో కూర్చున్నాడు దయానిధి. ములుకుల్లాంటి విమర్శలు రకరకాల వ్యంగ్యాలు వింటూ అలాగే రాతిబొమ్మలా నిలబడిపోయింది అరుంధతి.

ప్రక్కింటి రామయ్యపంతులు మాత్రం ఆమె మండే మనసు నర్థం చేసుకొని ఆమె వుంటున్న భాగంలోకి నడిపించుకుని వెళ్లాడు. లోపల హాల్లోకి వచ్చాక రామయ్య పంతులు కాళ్ల దగ్గర కూలబడి బావురుమని యేడ్చింది అరుంధతి. ముసలి వయసులో రకరకాల అనుభవాలు జీర్ణించుకొన్న పంతులు మవునంగా వుండే చేసంజ్ఞతో ధైర్యం కలిగించి ఆమెకూరట కలిగించాడు.

చాలా సేపటికి తేరుకున్న అరుంధతి— పంతులుగారి వైపు అతి దీనంగా చూస్తూ అడిగింది—

'బాబాయ్! నేనేమైపోయినా ఫరవా లేదు కాని దయానిధిగార్నెలా రక్షించేది?'

'చూడమ్మా! న్యాయానికి ఒకప్పుడు కాకపోతే మరొకప్పుడయినా మంచి జరగక పోదు. నాకు తెలిసినవాడే ఒక ప్లీడరున్నాడు — చిన్నప్పుడు నాదగ్గర చదివి వృద్ధిలోకి వచ్చినవాడు, నా అంతట నేనడిగితే కాదనడు. రేపు తెల్లవారాక నా వెంట రా తల్లీ! నీకు ఉపకారం చేసిన దయానిధికి నేనింతకన్నా చేయగల సహాయం లేదు.'

పంతులుగార్కి చేతులు రెండూ జోడించి, కన్నీళ్లతో అలాగే చూస్తూ వుండిపోయింది అరుంధతి. తన యింటికి వెళ్లిపోతూ ఉత్తరీయంతో కన్నీళ్లు తుడుచుకున్నారు రామయ్యపంతులు.

ఎప్పుడు తెల్లవారుతుందాని కళ్లలో దీపాలు వెలిగించుకొని ఆ రాత్రంతా అతి కష్టంమీద నెట్టుకు రాగలిగింది అరుంధతి. పంతులుగారు పిలవగానే ప్లీడరింటికి వెళ్లింది.

'అబ్బాయ్ చలపతీ! నేనంటే నీకున్న గౌరవమే ఈ మేలు చెయ్యమని అర్థిస్తూందోయ్! ఆడపిల్ల—పైగా నలుగురిలోనూ వెలివేయబడ్డ దౌర్భాగ్యురాలు. కాస్త న్యాయంగా పోయేవాడివి నీవు...కాస్త సహాయం చెయ్యి,'—

అంటూ చలపతిని అర్థించారు పంతులుగారు. కన్నీళ్ల మధ్య ప్రార్థనా పూర్వకంగా చూస్తున్న అరుంధతిని పరికించి చూశాడు ప్లీడరు చలపతి.

అంగీకారంగా తలవూపిన చలపతిని నిండుమనసుతో 'చల్లగా బ్రతకమని దీవిస్తూ, బ్రతుకుతెరువుకోసం ప్రైవేట్లు చెప్పుకునేందుకు వెళ్లిపోయారు పంతులుగారు. అప్పటినుండి నెలదినాలుగా చలపతి అరుంధతి ఇంటికి అవసరార్థం రావటం జరుగుతోంది.

నెల గడిచినా కేసు విషయ ఏమవుతుందో ఏమిటో అర్థంకాని అరుంధతికి ముందు నుయ్యి వెనుక గొయ్యిగా తయారయాయి సమస్యలు. 'మూడుసంవత్సరాల తరువాత దయానిధికి తన ఇష్టాన్నిచెప్పి అతనికోరిక ప్రకారం అతనికి చరణదాసిని కావాలనుకున్న ఆమెకి తిరిగి పాతరోజులు వెంట తరమటం ప్రారంభించాయి. దయానిధిని రక్షించాలంటే అటు ప్లీడరు దాహం తీరాలి. ఇటు పెరుమాళ్లయ్య తను కోరింది యిస్తే తప్ప తన కొడుకుని దారికి తెచ్చి కేసు కొట్టేసేలా చెయ్యనన్నాడు. అటు



కేసు వుపసంహరించుకోవాలంటే నువ్వు నాకు కావాలి! అప్పుడసలు సమస్యే లేదు. నేను తొందరపడ్డానని కోర్టులోనే చెప్తాను 'మరి నీ యిష్టం' అంటున్నాడు వెంకటేశం.

'ఎవరిమాటలూ నమ్మి మోసపోకు నీకు నేనున్నాను' అంటున్నాడు చలపతి. పంతులు గార్నేబట్టి అతనికే ప్రాముఖ్యమివ్వటానికి నిశ్చయించుకొంది అరుంధతి.

*　　　*　　　*

గతమంతా కళ్ల ముందు నిలిస్తే చలించిపోవటం జరగలేదు అరుంధతికి. ముళ్లకంపలో చిక్కుకున్న పట్టుబట్టవంటి తన జీవితాన్ని అతికష్టంమీద విడిపించాడు దయానిధి. అలా విడిపించటంలో అతను అదే ముళ్లకంపలో పడ్డాడు. అతడు వెలికి రావాలంటే మళ్లీ అదే ముళ్లకంపల్లోకి మళ్లీ తనే ప్రవేశించాలి...అంతే.

ఇక ఆలోచించలేకపోయింది అరుంధతి. మరునాడు ఉదయమే చలపతిని కలుసుకుని తాడోపేడో తేల్చుకోవాలని... అవసరమైతే ఇన్నాళ్లుగా తను శ్రమపడి సంపాదించుకున్న 'పరువు' అనేదాన్ని వదులుకోవాలని నిర్ణయించుకున్నది.

మరునాడు చలపతి కోర్టుకి వెళ్లేందుకు గంటముందు వెళ్లింది... మేడమీదున్న తన ఆఫీసురూంలో కూర్చోమని కాస్సేపట్లో పైకొచ్చాడు చలపతి...

'దయానిధిని ఎక్కువ శిక్ష పడకుండా కొద్దిపాటి జరిమానాతో నీకు దక్కేటట్లు చెయ్యాలంటే ఒక్కటే నువ్వు చెయ్యాల్సింది వుంది అరుంధతీ!'

చలపతి వక్రంగా పలికే పెదవులనూ—దాహంగా చూస్తున్న అతని కళ్లని, నిర్నిమేషంగా చూసి తల దించుకున్నది అరుంధతి. శృతిమించిన చలపతి అరుంధతిని సునాయాసంగా లోబరుచుకోవటానికిదొక్కటే సాధనం. 'తనకోసం పాటుపడిన దయానిధి జైళ్లపాలు కాకుండా వుండటం.'

పగలనక రాత్రనక రక్షణకోసం తన ప్రతి రక్తకణాన్ని వెచ్చిస్తూ దాచుకున్న పోగా మిగిలిన సౌశీల్యాన్ని లంచంగా చలపతికి అందించి 'మలినమైన శరీరంతో' ఇల్లు చేరుకుంది అరుంధతి. అభయమివ్వబోతున్న చలపతిని అసహ్యంగా తలుచుకోవటంకన్నా ఆ అబల చెయ్యగలిగినది లేదు.

పెరుమాళ్లయ్యగారి పెద్ద నౌకరు అందించిన చీటీ చదువుకుని పేలవంగా నవ్వుకుంటూ నౌకరువెంట పెరుమాళ్లయ్యగారి విశ్రాంతి మందిరంలో ప్రవేశించింది అరుంధతి...

'చూడమ్మాయ్! నేను అనుభవంమీద చెప్తున్నాను. నామాట గనుక వినకపోవంటే మావాడ్ని నిముషాల్లో వప్పిస్తాను; అంతగా వాడు కాదంటే ఆస్తి దక్కదని బెదిరిస్తాను...ఊ...ఏమనుకున్నావ్ పెరుమాళ్లయ్యంటే? నువ్వెంతమంది స్నీడర్లను పెట్టుకున్నా నా తరవాతే...ఆలోచించుకో!'

'అరుంధతికాయనమాటలు సవాలుగానే కాదు; ఆశాజనకంగానే కనిపించాయి. పతనమైన పతంగాన్నెంత బాగు చేసినా క్రొత్తగా తయారవదు. దయానిధినావుచ్చులోంచి విడిపించటానికెంత పతమైనా ఫరవాలేదు. ఒకసారి పతితనైనా పదిసార్లు పతితనైనా...ఒక్కటే...అనుకుంటూ సోఫాలో కూర్చున్న అరుంధతి భుజంమీద చెయ్యివేసిన పెరుమాళ్లయ్యగార్కి—ఆటంకం లేకపోయేసరికి ఆయనలో ముసలివాంఛలు మొసళ్లలా కోరలు చాచాయి.

రేకులు నలిగిన గులాబికి అరుంధతికి రవంతమాత్రం భేదం లేదు. వాడిగా కోరగావున్న ముళ్లమధ్య అందంగా ఆహ్లాదకరంగా పూచిన అందాల గులాబి—అరుంధతి అతిహీనంగా వాడిపోయింది.

లోకం పోకడ తెలియక కాలుజారిన అరుంధతి అనుభవం నేర్పిన పాఠాలు చదివి కూడ దయానిధికోసమని ఇంకా కాలు జారుతూనే వుంది.


ఇల్లు చేరిన అరుంధతి ఆకలికూడ తెలుసుకోలేని స్థితిలో నీరస స్థితిలో వాలు కుర్చీలో చేరబడి కళ్లుమూసింది. 'రేపే వాయిదా! పెరుమాళ్లయ్య తననుండి తీసుకున్న లంచానికి ఎంతవరకు 'సహాయం చేస్తాడో!' అనుకుంటూంది. చలపతిరావు మాటలమీద నమ్మకం పూర్తిగాపోయింది. ఇక పెరుమాళ్లయ్యే చెయ్యాలి యేం చేసినా.

అరుంధతి కళ్లలో కాంతిలాగే ఇంటా బయటాకూడ కాంతి తరిగి చీకటి క్రమ్ముకున్నది. ప్రక్కింట్లో గోడగడియారం అలా గంటలు మ్రోగించుకుంటూనే తిరిగిపోతున్నది. అలవోకగా నిద్రపోతున్న అరుంధతికి అడుగుల చప్పుడు కనులు తెరిపించాయి. ఎదురుగా నిలబడ్డ వెంకటేశాన్ని చూసి అప్పటిలా బెదిరిపోలేదామె. సరిగా కూర్చుని అతన్ని చూస్తోంది.

'ఇదిగో అరుంధతీ! మానాన్న ప్లాను నామీద పనిచేస్తుందనుకుంటున్నావేమో హూ! ఈ వెంకటేశం పట్టింది బంగారం కావాల్సిందే ఏమనుకున్నావో! నువ్వు నాదానివైతేనే రేపు 'శిక్షలేకుండా' దయానిధి బయటపడేది.'

'ఇదిగో చూడు అరుంధతీ! నేనడిగిందేమన్నా దొరకనిదా... తరగనిదా...చెప్పు?...

ఆ అమ్మాయిని చూసి, ఈల వేస్తావా... తప్పు కదోయ్...
స్త్రీ దేవతోయ్... అలా చెయ్యొద్దు... ఆఁ!...



# నలిగిన గులాబి

ప్లీడరుగాడికంటె ఈ ముసలాడికంటె
. . . సిపోయానా చెప్పు ?'

వెంకటేశం మాటలు మరి వినపడటం . . . రావేశాయి అరుంధతికి 'ఎవరికి చెప్పనని . . . ట్టించుకున్న చలపతి ఏమీ చెప్పనిదే . . . వెంకటేశానికి తెలియటం అసంభవం. . . . వ్వుకుంది అరుంధతి

'పరాయి ఆడదాన్ని అనుభవించిన చాలా మంది మొగాళ్లు అది దాచుకోవటం ఒక తప్పుగా పరిగణిస్తారు పైగా తమకొక ఆడది లొంగిపోయిందని చెప్పుకోవటం వాళ్ల పురుషత్వానికొక ఘనతగా కూడా అనుకుని తప్పనిసరిగా చెప్పుకుంటారు

పేలవంగా నవ్వే అరుంధతి పెదవులను చెంపలను పదేపదే తాకుతూ అంగీకారం కోసం యెదురుచూస్తున్నాడు వెంకటేశం.

'నూడు వెంకటేశం ! దయానిధి తరుపున మాట్లాడి నీ అంతట నువ్వే పొరపాటుచేసినట్లు వప్పుకుంటావని నాకు నమ్మకమేమిటి ?' తెలివిగా ప్రశ్నించిందామె

'ఆడినమాట తప్పేవాడినికాదు అరుంధతీ నేను— కావాలంటే కాగితం తెచ్చుకో చేతి వ్రాత వ్రాస్తాను'

వెంకటేశం చెప్పినట్లే కాగితంమీద వ్రాయించి సంతకం పెట్టించుకున్నది అరుంధతి తేలికగా నిట్టూర్చిందామె. 'ఇక దయానిధికేమీ శిక్షపడదు రేపు కోర్టులో వెంకటేశం తన పొరపాటు వప్పుకోకపోయినా అతను తనకు స్వహస్తాలతో వ్రాసిచ్చిన వాక్యాలు చాలు అతను బయటికి రావటానికి

వెంకటేశం తనకు ఇష్టమైనంతసేపు అరుంధతి ఇంట్లో అరుంధతితో ఆమె ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా గడిపేసి 'మళ్లీ రేపు కలుద్దాం'టూ వెళ్లిపోయాడు

ప్రాణమున్న ప్రతిమలా పతితురాలు అరుంధతి తెల్లవారేవరకు కంటిమీద కునుకు లేకుండ గడిపి కోర్టు వేళకి అక్కడికి చేరుకున్నది ఆమె కన్నా ముందు చేరుకున్న పంతులుగారు చాలా ఆందోళనగా చలపతితో మాట్లాడుతున్నారు చలపతివయిపు అసహ్యంగా చూసి లోపలికి వెళ్లిపోయింది అరుంధతి.

* * *

'అరుంధతీ! నువ్వు కాదన్నా నీకోసం నేను అలమటిస్తుంటే ఇంత జరిగాక నన్ను కాదని వెళ్లిపోతున్నావ్ ఎందుకిలా మారిపోయావ్ ?'

దయానిధి గొంతుకలో గరగర మంటున్న దుఃఖం అరుంధతి గుండెలను రంపంలా పరపర కోస్తుంటె రైలు కమ్మీలను గట్టిగా పట్టుకుని ఇంజను పొగలోకి చూస్తూ నిలబడిపోయింది అరుంధతి.

'అతనికి తెలీదు జైలు శిక్షపడకుండా యెలా విడిపించబడిందీను తను అతన్ని



కైఫెల్డ్ ఉక్కుతో ఇటలీ టెయిలర్ రాజేన తయారు చేసిన గౌను (యు పి.ఎస్—డాడ్)

భర్తగా అందుకునే సమయంలో తిరిగి అధః పాతాళానికి అణగద్రొక్కబడింది—ఆ సంగతి అతనికి తెలీదు. తను పడుపు వృత్తిని చేపడితే తప్ప అతనికి మోక్షం కలగదనే సంగతి పదుగురినోట వింటూ అతనికి భార్య కావటం అసంభవం

'అందుకే...అందుకే అతనంటే తన కెంతమాత్రం ప్రేమలేదని అతన్ని నమ్మించింది కాని అతనెందుకో తన మాటలు పూర్తిగా నమ్మటం లేదు అందుకే తనెంత చీదరించుకున్నట్లు నటించినా, ఇంకా రైలువరకూ వచ్చి ఇంకా ఇంకా ప్రాధేయపడుతున్నాడు'

'దయానిధిగారూ! ఆడదానికి కూడా మనసుండదనుకుంటున్నారా? మీరంటే నాకు గౌరవమే. మీ సహాయం మరువలేను—కాని—మిమ్మల్ని శారీరకంగా కాంక్షించలేను అంతే కాదు భర్తగా అసలు ఆలోచించనే లేను నన్ను క్షమించండి నన్ను వెళ్లనివ్వండి—సెలవ్!'

'మోసం. నన్నెందుకిలా చిత్రవధ చేస్తావ్ అరుంధతీ!'

'అరుంధతీ! ఇలా నాలాంటివాళ్ల జీవితాలతో చెలగాటాలాడకు. వెళ్లు...వెళ్లి ఇకనైనా బాగా బ్రతుకు.. వెళ్లు'

బాధగా అనేసి మొహం ప్రక్కకి తిప్పుకున్నాడు దయానిధి రైలింజను గుండెలు దద్దరిల్లేలా ఫీంకరించి చక్రాల్ని కుదుపుకుంటూ వేగాన్ని పుంజుకోవటం ప్రారంభించింది.

నవ్వింది అరుంధతి నవ్వే పెదవుల వెనుక బాధగా రోదన సుళ్లు తిరుగుతూంది. కన్నీళ్ల మధ్య దయానిధిరూపం క్రమంగా కరిగిపోతూంది ఎన్నో యుగాల అనుబంధంలా తలపింపచేసే తమ అనుబంధం—ఈనాటికి ఈ విధంగా ఈ రైలు దూరంగా లాగి త్రెంచుతూంది.

'వెళుతున్నాను దయానిధి! నువ్వంటేనే నాకిష్టం! కాని కాలం పాములా వెంటబడి క్షణక్షణం కాటు వేసే నన్ను మాత్రం భార్యగా కోరుకోకు... వెళ్లు ... సుఖంగా నువ్వే బ్రతుకు.'

అరుంధతి మూగమనసు బాధగా రోదించింది ●

30—5—69

# ఫాదర్ హెచ్. సాంతపావ్



1968 వరకు భారతప్రభుత్వ వృక్ష శాస్త్ర విభాగం (బొటానికల్ సర్వే) డైరక్టర్‌గా పనిచేసిన ఫాదర్‌సాంతపావ్ మన దేశంలో వివిధ ప్రాంతాలల్లోని వృక్ష సంపదని గురించి గత 30 సంవత్సరాల నుంచి నిర్విరామంగా అన్వేషణలు జరిపారు వీటి ఫలితాలు 300 ప్రచురణలలో క్రోడీకరించబడ్డాయి. వీటిలో అనేక గ్రంథాలు కూడా వున్నాయి 'సామాన్య వృక్షాలు' అనే వీరి గ్రంథం 1966లో యింగ్లీషులోను, 1967లో హిందీలోను ప్రచురితమయింది మరాఠీ, బెంగాళీ, తమిళ భాషల్లో కూడ ప్రచురించబడుతోంది యింతేకాక ఫాదర్‌సాంతపావ్ యూరప్‌లోని ఆల్ప్స్ పర్వతాలమీద, బెలూచిస్తానులోను కూడా వృక్ష జాతుల్ని గురించి పరిశోధించారు ఈ అన్వేషణలన్నింటిలోను వీరు లక్షకి పైనే మొక్కల్ని సేకరించారు

ఫాదర్‌సాంతపావ్ 1903 లో స్పెయిన్ దేశంలో పుట్టారు. 16వ ఏట జీసస్ సంఘంలోచేరారు స్పెయిను, లండను, యింకా యితరచోట్ల ప్రాచీన, అధునిక భాషల్లో విద్యాభ్యాసం చేశారు

1927లో గ్రిగోరియన్ విశ్వవిద్యాలయం (రోమ్)లో తత్వశాస్త్రంలో పి హెచ్ డి తీసుకున్నారు. 1928లో భారతదేశం వచ్చి స్థిరపడిపోయారు తర్వాత లండన్ యూనివర్శిటీ వృక్షశాస్త్రంలో పి హెచ్ డి తీసుకున్నారు రెండు సంవత్సరాలపాటు రాయల్ బొటానిక్‌గార్డెన్స్ (క్యూ, ఇంగ్లండ్) లో పనిచేశారు.

1940 నుంచి బొంబాయి సెంట్‌క్జావియర్స్ కాలేజీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. 1954లో భారతప్రభుత్వం బొటానికల్ సర్వేని పునరుజ్జీవింప చేయాలనే తలంపుతో ఫాదర్ సాంతపావ్‌ని ప్రధాన వృక్షశాస్త్రజ్ఞుడుగా నియమించారు 1961—68లో బొటానికల్‌సర్వే డైరెక్టర్‌గా పని చేసారు

మనదేశంలో వృక్షశాస్త్రజ్ఞునికి లభించగల సన్మానాన్ని ఫాదర్‌సాంతపావ్‌కి లభించాయి. 1962లో రష్యాలో పర్యటించిన భారత వృక్షశాస్త్రజ్ఞుల ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించారు 1964లో ఎడింబరోలో జరిగిన పదవ అంతర్జాతీయ వృక్షశాస్త్ర కాంగ్రెస్‌కి హాజరైన భారతప్రతినిధి వర్గానికి కూడా వీరే నాయకులు అనేక జాతీయ, అంతర్జాతీయ, విదేశీయ వైజ్ఞానిక సంఘాల్లో సభ్యులు

మనదేశ వృక్షసంపదని గురించి పరిశోధించవలసిన ఆవశ్యకత ఎంతైనా వుంది ఈ లక్ష్యసాధనకి ఫాదర్‌సాంతపావ్ చేసిన కృషి ప్రశంసనీయము.

—డా॥ ఆర్. ఎల్. ఎన్. శాస్త్రి.